# రోడ్లు నాగరికతను సూచించును

## పులికంటి కృష్ణారెడ్డి

(మోడల్స్ : సత్యనారాయణరావు                                    ఫొటో : రామ్. జి, రవి)

అతడు ఆ బాటమీద వస్తున్నాడు!

పోతున్నాడు!

అతడొక్కడేగాదు- ఆ బాటమీద వస్తున్నది!- పోతున్నది!- ఎందరో వస్తున్నారు మరెందరో పోతున్నారు.

కొందరు కాలినడక మీద .... కొందరు రెండెద్దు బండ్లమీద, సెకిళ్ళమీద.... మరి కొందరు బస్సులమీద వస్తున్నారు. పోతున్నారు. అయితే అతడు మాత్రం కారులో వస్తున్నాడు. పోతున్నాడు!

ఓ పల్లెను పేటను కలుపుతున్న ఆ బాటకు చరిత్ర ఉంది. ఆ బాటమీద కారులో దర్జాగా ప్రయాణిస్తున్న అతనికి చరిత్ర ఉంది!

కాకులు దూరని కారడవి చీమలు దూరని చిట్టడవి ఆ పల్లెకు పేటకు మధ్య ఉండేది. ఈ అడవి గుండెల్ని చీల్చుకొని పల్లెను పేటను కలుపుతున్న కాలిబాట. పల్లెనుండి బయలుదేరి పేటను చేర యత్నిస్తున్న నాగరాజులా ఉండేది.

కాలక్రమేణ మనిషి నాగరీకుడవుతూ వచ్చాడు. నాగరీకుడైన మనిషి అన్ని రంగాల్లో అభివృద్ధిని సాధించయత్నిస్తున్నాడు. ఆ సాధన ఫలితమే— కాలిబాట బండిబాట అయింది. బండిబాట కంకరబాట అయింది. ఒకప్పుడు కేవలం కాలినడకకే ఉపయోగపడుతూండిన ఆ బాటమీద యిప్పుడు బండ్లు మోటారు కార్లు— దూసుకొని పోకపోయినా పడుతూ లేస్తూ పయనిస్తుంటాయి!

ఆ బాటమీద అతడు దినమూ ఉదయాన కారులో వస్తున్నాడు. సాయంకాలము తిరిగి పోతున్నాడు.

అతడి పేరు అరుణాచలం!

అరుణాచలం ఆ పల్లెలో పుట్టాడు. ఓ మధ్య తరగతి రైతు కుటుంబములో పుట్టిన అరుణాచలం- ఆ నాటి పరిస్థితుల దృష్ట్యా ఎద్దుల గొట్టి ముద్దలు తినవలసిన వాడే - కానీ పట్టుదలకు పరిశ్రమతో డైతే మనిషి సాధించలేని దేదీ లేదని నిరూపించ గలిగాడు! అందుకే కారులో ప్రయాణం చేస్తున్నాడు.

దాదాపు మూడున్నర దశాబ్దాల ముందటి మాట!

ఆ పల్లెలోని ప్రాథమిక పాఠశాలలో చదువు పూర్తి చేశాడు. పై చదువులకు పేటకు పోవాలని పట్టుబట్టాడు అరుణాచలం.

పల్లెకు పేటకు మధ్య దూరం నాలుగు మైళ్ళు!—

అరుణాచలం ఆశలకు అతడి తండ్రి అభిప్రాయాలకు అమడ దూరం!!

"ఓ యబ్బో యీడు సదివి ఉద్దేగాలు సేసి ఊళ్ళేల బొయ్యేది సాలుసాలుగనీ- అబ్బోణ్ణి నిద్దరలేపి పెద్దబాయిలో మోట గట్టమను!— దేవుడిచ్చిన కొండ్ర అంతో యింతో వుంది. దాన్ని దున్నుకొని బతికితే సాలు!" అని రాగం తీసేవాడు అరుణాచలం తండ్రి

అరుణాచలం కూడ ఆ అబ్బకు కొడుకే గదా!- అతడు మాత్రం తక్కువ తిన్నాడా? ఎప్పుడు రాగం తీయాలో ఎలా రాగం తీయాలో అభ్యసించి రాగంతీయడానికి ఆరంభించాడు:

"అమ్మా నేను చదువుకొంటానమ్మా!.... నిజంగా చెబుతున్నా!- నేను కలెక్టరవుతానమ్మా - అయ్యతో చెప్పమా! నన్ను చదివించమ్మా!" అని వెక్కి వెక్కి రాగాలాపన చేసేవాడు.

వేలెడంత బుల్లోడి- బుల్లిబుల్లి మాటలకు ఆ తల్లి ఎంత ఆనందంతో పరవశించేది. తన కొడుకు కలెక్టరయినంతగా సంబరపడేది!

పొలం పనులతో అలసి సొలసి యిల్లుచేరిన భర్తకు రాత్రిపూట వేడి నీళ్ళ స్నానానికి తోడి సహించినట్లుగా వీపు రుద్దుతూ ఎక్కిబెట్టిందో!- చక్కగ మరుకేళి సొక్కియుండెడివేళ చెవి కెక్కించిందో!- తెలియదుకానీ- అయ్య అమ్మ మాట విన్నాడు.

అసలు అమ్మమాటవినని అయ్యలున్నారా!- అని!—

అరుణాచలం పై చదువులకని పేటకు నడుస్తున్నాడు!!

పల్లెకూ పేటకూ మధ్యదూరం నాలుగు మైళ్ళు! అరుణాచలం దినము నడుస్తున్నది ఎనిమిది మైళ్ళు!!- అంతే ఉదయాన అమ్మ కట్టియిచ్చిన సద్దిబువ్వ మోసుకొని పేటకు వెళ్ళుతున్నాడు. మధ్యాహ్నం పేట దరిదాపుల్లో వున్న ఏ బావి గట్టునో కూర్చొని తింటున్నాడు. సాయంకాలం తిరిగి వస్తున్నాడు. నాలుగు నాలుగు ఎనిమిది మైళ్ళు కాలికి కాలు కొట్టుకొంటూ నడిస్తేనేకానీ- మాధ్యమిక విద్య అలవడని రోజులవి!

**సభలో జనాన్ని చూసి కూలీజనం చప్పట్లు కొట్టారు-చెట్లమీదపిట్టలు రెపరెపలాడాయి· ఆ చప్పట్లు గుండెలపై సమ్మెట పెట్లులైతే అరుణాచలం వంచిన తల పైకి ఎత్తలేదు.**



కన్నుమూసి తెరిచేలోపుగ మూడేండ్లు గడచిపోయాయి ! అరుణాచలం మాధ్యమిక విద్య పూ రయ్యింది

ఆ పాఠశాలకేగాదు. ఆ జిల్లా అంతటికి ప్రథముడుగా నెగ్గిన అరుణాచలాన్ని- బ్రహ్మరథం పటడమేకాదు- ఎలాగన్నా పై చదువులకు పంపాలని నిర్ణయించుకొన్న అధ్యాపకులలో కొందరు సరాసరి పల్లెకే ప్రయాణం కట్టారు. అరుణాచలం తెలివితేటల్ని పండు ఒలిచి చేత బెట్టినటుగా వివరించి అతని ఉజ్వల భవిష్యత్తును కొండంతలు చేశారు తెలివిగల పిల్లవాళ్ళకు ప్రభుత్వసహాయాన్ని వివరించారు

'చూడండయ్యా ! మీరు చెప్తా వుండేది యినేదానికి శానా బాగానే వుండాది నేన్జెప్పేదేమిటంటే దేవుడిచ్చిన కొండ ఎంతోయింతో వుంది ఎంత సదివినా అంతకంటే సదివినోడు యింకొకడుండనే వుంటాడు వాడిదగ్గర చేతులు కట్టుకొని నిలబడాల్సిందేగదా ?— ఎందుకొచ్చిన కర్మ ?- మన దగ్గిర దినవూ పది మంది కూలీల్ని పని జేసావుంటారుగదా - వాళ్ళకింత బెట్టి మనవింత తింటే రాతిపొయ్యే జలమాలకు ఎందుకీ బాదరబందంతా ?-" అని నిలదీసి అడిగాడు అయ్య !

పాఠం చెప్పే అయ్యవార్లకు పాఠం విన వలసి వచ్చేసరికి ఒకరిమొగం ఒకరు చూసుకో వలసి వచ్చింది !

వాళ్ళ నిస్సహాయ స్థితిని గమనించిన ఆ అయ్య నోటినిండుగా నవ్వాడు

ఆ నవ్వును గమనించిన అయ్యవార్ల మొగాలు మరీ నల్లబడ్డాయి !

సంభాషణ్ని కరచుకొని ఈ మాటల్ని వింటున్న అరుణాచలం కండ్లల్లో కన్నీళ్లు వల వల రాలుతున్నాయి. తలుపుచాటున నిలబడి భరవాలకం గమనిసున్న అరుణాచలం తల్లికి- భర్తమీదబడి బాదుదామన్నంత కోపం వస్తూ ఉంది !

పరిస్థితిని అవగాహన చేసుకొన్నాడు ఆ అయ్య

"వాడు ఏడుస్తున్నాడు వాళ్ళమ్మేమో నాలుకలు కొరకతా వుంది. మీరింతగా చెబుతున్నారు. సరే ! యింతమంది మాటకు నేనొక్కడు అడ్డం సెప్పేదేం బాగుంటుంది. అట్లానే సదువుకోనియ్యండి !" అన్నాడు ఆ అయ్య

అందరి మొగాలు అరవిరిసిన పువ్వులయ్యాయి !

అరుణాచలం ఉన్నత విద్యాభ్యాసము తిరుపతిలో ప్రారంభమయింది !

అరుణాచలం ఉత్తమ విద్యార్థి అనిపించుకున్నాడు. ఉపకార వేతనం సంపాదించాడు. అప్పుడేమో జిల్లాకంతటికీ ప్రథముడుగా నెగ్గితే యిప్పుడేమో దేశానికంతటికీ ప్రథముడుగా నెగ్గాడు కళాశాలలో అడుగుబెట్టాడు !

కలెక్టరు కావాలని కలలుగన్న అరుణాచలం గణితశాస్త్రంలో ప్రవీణుడయినాడు. ఇంజనీరింగులో పట్టభద్రుడయినాడు. బంగారు పతకాన్ని చేజిక్కించుకొన్నాడు.

అరుణాచలం వృత్తిరీత్యా ఓ ఇంజనీర్ !

'కుల ముద్ధరింప నొకడే :, అన్నట్లుగా ఇంజనీర్ల కులముద్ధరించడానికి అరుణాచలం

నీతినిజాయితీకిమారుపేరుగా .. మేధాశక్తికి గీటు రాయిగా అరుణాచలం త్వరలో నే పేరు పొందు కొన్నాడు. విశ్వవిద్యాలయాలు అతిని ఆహ్వా నిస్తున్నాయి. విదేశాలలో సైతం అతనిమాట వినబడుతూ ఉంది.

పట్టుదల పరిశ్రమ కలబడితే పేరు ప్రఖ్యా తులు నిలబడుతాయి :

అరుణాచలం వృత్తిరీత్యా ఓ చీఫ్ ఇంజ నీర్ :

వివిధ విశ్వవిద్యాలయాలలో ఉపన్యాసాలు ....విదేశ సాంకేతిక నిపుణులతో సంప్రదిం పులు-అరుణాచలానికి చేతినిండుకు డబ్బు :

ఇప్పుడు అరుణాచలం దృష్టి పుట్టిపెరిగిన ఊరిమీదికి మళ్ళింది :

ఇప్పుడక్కడ తన ఔన్నత్యాన్ని చూచి ఆనందపడవలసిన తల్లిదండ్రులు లేరు. పుటీ నప్పుడు అన్నదమ్ములు- పెరిగితే దాయాదులని పించుకోవడానికి తల్లిదండ్రులకు మగసంతానం తనొక్కడే కాబట్టి అన్నదమ్ములసలే లేరు. ఇక పోతే ఒక అక్క-ఒక చెల్లి- వాళ్ళ వాళ్ళ కాపు రాలతో హాయిగా ఉన్నారు వాళ్ళు. అయితే ఆ పుట్టి పెరిగిన ఊళ్ళో సుద్దమిద్దె స్థానంలో ఓ అందమైన మేడ కట్టుకొని ఆ మేడను వేసవి విడిదిగా వాడుకోవలెనన్న సంకల్పం కలిగింది.

అందుకే అరుణాచలం ఆ బాటమీద దినము వస్తున్నాడు. ఆ పల్లెలో కడుతున్న మేడను పర్యవేక్షిస్తున్నాడు. సాయంకాలం తిరిగి పోతు న్నాడు.

ఆ రోజు ముగ్ధురాళ్ళ మిట ఎక్కుతూ ఉంది కారు :- అయితే మూడుసార్లు 'గేర్' మార్చ వలసి వచ్చింది.

'ఛీ :' అని విసుక్కొన్నాడు అరుణాచలం.

అదే విదేశాలలో అయితే కార్లో కూర్చుంటే పూలతెప్పమీద తేలిపోతున్నట్లుంటుంది. ఏమి దేశమో ? ఏమి బాటలో ??

తన భావన తనకే ఎబ్బెట్టుగా తోచింది అరుణాచలానికి :- కారును బాట ప్రక్కగా ఆపు చేశాడు. కారుదిగి ముగ్గురాళ్ళవంక చూస్తూ తనలో తాను పిచ్చిగా నవ్వుకొంటున్నాడు :— అలా నవ్వుతూంటె ఎన్నో చిన్ననాటి జ్ఞాపకాలు చిత్రంగా కనులముందు మెదులుతున్నాయి.

ఆ పరిసర ప్రాంతాల్లో మట్టి ముగ్గుపిండిలా తెల్లగా ఉంటుంది కాబట్టి ఆ వంకను ముగ్గు రాళ్ళవంక అంటారు. ఆ వంకచాల లోతయిన వంక. ఆ వంక మిటమీద నిలబడి చూస్తే రెండు కొండ చరియలు వియ్యమందడానికో నెయ్యమందడానికో చేతులు కలుప్రయత్నించి నట్లుంది.

వానాకాలంలో ఆ వంక గట్టుతన్ని పారు తుంది. ఆ సమయంలో అటువైపు వారు అటు వైపే :- ఇటువైపు వారు యిటువైపే :- ప్రవాహ ఉధృతం తగ్గేవరకు రాకపోకలు స్తంభించిపోతాయి :

ఉప్పుకు పప్పుకు- గుడిసెలో బుడ్డీ దీపానికి కిరసనాయిలుకు పేటమీద ఆధారపడిన పల్లెలు ఆ సమయాలో తల గోక్కుంటూ గొణుక్కుం టుంటాయి :-పల్లెల్లో పండే కూరానారా పేటలో అమ్ముకొని జీవించే సన్నకారు రైతుకుటుం బాలు కుళ్ళిపోతున్న కూరగాయల్ని చూచి కుమిలి పోతుంటాయి :- వానాకాలంలో యిలా అయితే యిక ఆ పల్లెల్లో పండించే బెల్లం. వేరుశనక్కాయలు. చింతపండు మొదలయిన సరుకులు పేటకు చేరవేయడానికి రెండెడ్లబండ్లే శరణ్యం. ఆ బండ్లు ఆ వంకలో దిగి ఎక్కా



ఇంకానయం !

"మీరింట్లో లేకపోవడంచూసి ఎవడో దొంగ వెధవ నా స్టీలు బిందె పట్టుకుపోయాడండీ' కొంపుమునిగ రాగానే భర్తతో ఫిర్యాదు చేసింది సుమిత్ర

"ఇంకానయం నేనులేను నా రిస్టువాచీ బిట్టలూకూడా పోయి ఉండేవి" అన్నాడు రామారావు తక్కున.

-మురారి (విడదవోలు)

లంటే తల ప్రాణం తోకకే వచ్చేది :

ఓ రెండెడ్ల బండి పల్లంలో దిగుతూంటే- ఎంతో చాకచక్యంగా 'సరకు' వేయవలసి వచ్చేది. లేకుంటే బండి దొలు దొల్లు పుచ్చ కాయలా దొరలి అడవిపాలు కావలసిందే :- ఇక మిట్ట ఎక్కాలంటే కనీసం నలుగు రైదు గురు మగాళ్ళు చక్రాలకు భుజాలు మోటించ వలసిందే :- ఆ అదిలింపులకు దెబ్బలకు జోరు మీద ఉన్న కోడెలు కూడా పుర్రుపారేవి.

అరుణాచలం-చీఫ్ యింజనీర్- ఆలోచనలు అక్కడికి ఆగాయి

తాను చిన్నప్పుడు ఆ బాటమీద నడుస్తుంటే వచ్చే పోయే బండ్లవాళ్ళు ఎంతమంది 'సరకు' వేయమని బ్రతిమిలాడేవారో


ఆ చిన్నవయసులోనే సరకు వేయడంలో తాను ఎంతో నైపుణ్యాన్ని ప్రదర్శించేవాడు ఈ భావన మనసులో మెదిలేసరికి మరీహాయిగా నవ్వుకొన్నాడు అరుణాచలం :

అంతెందుకు ?- ఆ రోజుల్లో పెట్రోలు కొరత. మోటార్లు 'కోల్ గ్యాస్' తో నడిచేవి అంటే- ప్రతి బస్సు వెనుక ఓ పెద్ద పీపా ఉండేది. ఆ పీపా కిందుకు బొగ్గు నింపేవాళ్ళు. నిప్పు పెట్టి 'బ్లోయర్' లో గాలి ఎక్కించేవాళ్లు. ఆ బొగ్గు మంట ద్వారా ఉత్పత్తి అయ్యే గ్యాస్‌తో మోటార్లు నడిచేవి. మంట తగ్గినపుడో లేదు ముగ్గురాళ్ళ మిటవంటి మిట్టలు ఎదురైనపుడో ఈ మోటార్లు మొండికేసేవి. అప్పుడు 'బ్లోయర్' తిప్పవలసి వచ్చేది. ఎన్నిసార్లు తాను ఆ ముగ్గురాళ్ళ మిట్టదగ్గర బ్లోయర్ తిప్పి కండక్టర్ దయసంపాదించి బస్సులో టిక్కెట్టు లేని ప్రయాణం సాగించలేదు ?-

చాలాకాలానికి ఆ మిట్టమీదనిలబడి హాయిగా నవ్వుకొన్నాడు అరుణాచలం :

భయం :

-కందికట్ల





## ఉపన్యాసం

"సెక్రెటీ నేను పది నిమిషాలకి సరిపడే ఉపన్యాసం రాసివ్వమన్నానుకదా, మరి చదివే సరికి అరగంటపట్టిందే !" అడిగాడు వినాయక రావ్ సెక్రెటరీని.

"నే రాయడం పదినిమిషాలకనే రాశాను సార్. పొరపాటున మీరు దానితో కలిపివున్న కార్బన్ కాపీలుకూడా చదివేశారు" అన్నాడు సెక్రెటరీ.

—జి. జోగారావు (ఖరగ్ పూర్)

చిన్ననాటి అనుభూతులతో హాయిగా నవ్వుకొంటూ ఉండిన అరుణాచలం ఒక్కసారిగా గంభీరంగా మారిపోయాడు ! అతని దృక్కులు తీక్షణమైనాయి. అతని బుర్ర వేడెక్కింది.

వేడెక్కిన బుర్ర ఓ నిర్ణయానికి రావడానికి ఎంతో సేపు పట్టలేదు !

ముగ్గురాళ్ళవంకమీద వారధి కట్టవలెనన్నది —ఆ నిర్ణయం ! !

తృప్తిగా గాలి పీల్చుకొన్నాడు అరుణాచలం !—

* * *

రాజు తలచుకోవాలేకానీ దెబ్బలకు కొదువ ఉండదు !

అరుణాచలం ఛీఫ్ యింజనీరు. అందులో అంతో యింతో పేరున్న మనిషి. నొక్కవలసిన మీట నొక్కితే బల్బు వెలుగుతుంది. ఆ కిటుకులు తెలిసిన యింజనీర్ అరుణాచలం ! నొక్కవలసిన చోటనే నొక్కాడు.

నెలలు తిరిగీ తిరగకముందే ముగ్గురాళ్ళ వంక వారధి పని ప్రారంభమయింది.

ఆ పాయకట్టులో ఎవరినోట విన్నా ఒకటే మాట వినిపిస్తూ ఉంది.

"వానలా కురవకపాయ. దాపుల్లో నీళ్ళు లేకపాయ. ఎండలా మెండికొడతా ఉండాయి. అన్నీ సరిగా వుంటేనే ఈ కూలి బతుకులు అడికాడికి ; ఈ సమయములో ఆ మహన్నబావుడు వారాది పని చూపించకుండావుంటే గుక్కెట్లోకి గెంజిలేక సచ్చుండాల్సిందే !— ఆ తండ్రి సల్లగుండాల !

కూలీలకు కొదువలేదు ఛీఫ్ యింజనీర్ తన పనిగా భావిస్తున్నాడు కాబట్టి సామానుల సరఫరా సవ్యంగా కొనసాగుతూ ఉంది. ఈ వంతెన నిర్మాణం తొందర్లో పూర్తిచేసి ఛీఫ్ ఇంజనీర్ని 'కాకా' పటదలచిన కంట్రాక్టర్ రాత్రింబవళ్లు అక్కడే మకాం వేశాడు !

అరుణాచలం అప్పుడప్పుడు వస్తున్నాడు. జరుగుతున్న పనిని పర్యవేక్షిస్తున్నాడు. ముగ్గురాళ్ళ వంక పరిసర ప్రాంతమంతా మిట్టాపల్లం చదునుచేసి చెట్టూ పుట తీసివేసి కూలీ జనం ఈత ఆకుతో గుడిసెలు వేసుకొన్నారు. ఇప్పుడా ప్రాంతం దాదాపు ఓ పల్లెలా దర్శనమిస్తూ ఉంది.

వంతెన పని జరుగుతూ ఉంటే—పుల్లదుమ్ము మబ్బు తునకల్లా పైకి లేస్తూ ఉంది. పని ఆపు చేసినపుడు గుడిసెల్లో నుండి ఆ కరవు సమయంలో పొగ రాజుకొంటూ ఉంది. తాను పుట్టి పెరిగిన ప్రాంతానికి ఈ మాత్రం సహాయం తనద్వారా జరిగినదన్న భావన అరుణాచలం గుండెల్లో పుట్టేసరికి కాస్త 'మెడ బిళ్ళ' అయింది.

ఛీఫ్ యింజనీరుగారు స్వయంగా పర్యవేక్షిస్తూ ఉండడం....కాంట్రాక్టరు పట్టుదలతో పనిచేయించడం పేట చేరుకోవడానికి యిన్నాళ్లూ పడిన యిబ్బందులు యిక వుండబోవన్న తలంపుతో కూలీలు అమితోత్సాహంతో పనిచేయడం ఏడాది తిరుగకముందే వంతెన పని పూర్తి అయింది!

రహదార్లు మరియు భవనముల శాఖామాత్యుల అమృత హస్తాలతో ప్రారంభోత్సవం సంకల్పించాడు అరుణాచలం!

అపాయ కట్టంతా దండోరా మూలంగా తెలియచేశాడు —పలానా రోజు రహదార్లు మరియు భవనముల శాఖామాత్యులు వారధికి ప్రారంభోత్సవం చేస్తున్నారని పేటలో కరపత్రాలు పంచిపెట్టారు.

ఆ రోజే ప్రారంభోత్సవం!

ఆ రోజు పల్లె పేటా మూతులు చూచుకొని మురిసి పడుతున్నాయి ఆ ముగ్గురాళ్ళ వంక దగ్గర.


పచ్చని తోరణాలతో.... గెలలు వేసిన అరటి మాకులతో.... రంగు రంగు కాగితాల అలంకరణతో వేసిన పెద్ద పందిరి క్రింద చూడ ముచ్చటగా నిర్మించిన వేదికపై మంత్రివరేణ్యులు ఆసీనులయ్యారు. వారి ప్రక్కన స్థానిక శాసనసభా సభ్యుడు. అతని ప్రక్కనే కాంట్రాక్టరు. ఆ వరుసలోనే ఈ చివరగా అరుణాచలం! అందమైన వేదిక హుందాగా కనుపించింది!

మదరాసు మహానగరం నుండి ప్రత్యేకించి తెప్పించిన రోజా పూలమాలను యిద్దరు మనుష్యులు అతి జాగ్రత్తగా మోసి తెచ్చి మంత్రిగారి మెడలో వేశారు. మంత్రిగారు దర్జాగా నిలబడుదామనుకొన్నా - పాపం! మెడ వాలిపోయింది!

ఆ తరువాత మంత్రిగారు వాలిపోయిన మెడను ప్రయత్నించి ఒక దారికి తెచ్చుకొన్నారు. ఒక దారికి వచ్చినదని తెలియడానికేమో తెపరాయించారు. ఆ తరువాత మేజా మీద గ్లాసులోని ఎడనీరు టెంకాయ నీళ్ళ

మళ్ళీ తప్పాడు !

—చో



ఒక్క గుక్కలో తాగారు. కంటి అద్దాలు సవరించుకొని కాగితాలు చేతికందుకొన్నారు.

"మహాశయులారా మీకందరికీ తెలుసు మనిషికి మనిషికీ మధ్య అవగాహనకు రహదార్లు ముఖ్యం. అదేవిధంగా — మీకందరికీ తెలుసు పల్లె పల్లెకు మధ్య పట్టణానికీ పట్టణానికీ మధ్య—రాష్ట్రానికీ రాష్ట్రానికి మధ్య - అవగాహనకు రహదారు అవసరం అంటే - మీ కందరికీ తెలుసు యిక్కడ ఒక ప్రక్క పల్లె ఉంది మరొక ప్రక్క పేట వుంది. పల్లె పేట మీద పేట పల్లెమీద ఆధారపడివున్నాయి. ఇంత కాలంగా ఈ ముగ్గురాళ్ళ వంక పెట్టిన యిబ్బందులలో మీరు మునిగిపోయారు. ఇక ఈ వంకమీద కట్టిన వారధి పై పూలతెప్పలా తేలిపోతారు! (సభలో కరతాళ ధ్వనులు)

కరతాళ ధ్వనులు ఆగిన తరువాత అందుకొన్నారు మంత్రిగారు :

మీ కందరికీ తెలుసు! మన రాష్ట్రంలో ఎనిమిది లక్షలా అరవై నాలుగువేలా తొమ్మిది వందలా తొంభై తొమ్మిది కిలోమీటర కాలిబాటలున్నాయి (ఎవరు కొలిచారో ?) అందులో ముప్పాతిక వంతు మట్టిబాటలున్నాయి మిగతా తారురోడ్లు. ఈ కాలిబాటలు మట్టి బాటలూ తారు రోడ్లు కావాలి ప్రజల కడగండ్లు తీరిపోవాలి

మహాశయులారా! మీకందరికీ తెలుసు విదేశాలలో బాటల మీద పాలుపోసి పాలు ఎత్తుకోవచ్చు!.... మీకందరికీ తెలుసు... రోడ్లు నాగరికతను సూచిస్తాయి అని -

మీకు తెలుసు మీకు తెలుసు!!— అని కొనసాగిన మంత్రిగారి ఉపన్యాసము మంత్రిగారిది కాదని అంతరంగిక కార్యదర్శి అవస్థపడి తయారు చేసినదని అతనికి తెలుసు

మంత్రిగారి ఉపన్యాసం పూర్తి అయింది

స్థానిక శాసనసభా సభ్యుడు మాట్లాడుతున్నారు

ఇలాంటి సభలకు మాటలకు ఎన్నడూ నోచుకోని వెర్రినాయాలి గుంపు మెడలు విక్కబెట్టి చెవులు రిక్కించి వింటున్నారు!

ఈ వంతెన నిర్మాణంలో అహరహము కష్టించిన కూలిజనం—మొల పంచెలతో మోడుల్లా నిలబడి చేతులు మోడ్చి నిలబడి ఉన్నారు— అల్లంత దూరంలో!

అరుణాచలం వేదికమీద కూర్చున్నా—పరిసరాలను నిశితంగా పరికిస్తున్నారు!

పచ్చని పసుపు రాసుకొని కాటుక దిద్దుకొని పెండ్లి పీటలమీదికి పోనున్న పెండ్లికూతురిలా వారధిముందు నిలబడి ఉందొక మైలురాయిలాంటి రాయి పచ్చని పసుపు రంగుతో-నల్లని అక్షరాలతో నిగనిగలాడుతూ ఉంది.

మొట్టమొదట అరుణాచలం దృష్టిలో పడింది ఆ రాయి.

"రోడ్లు నాగరికతను సూచించును"

ఆ తరువాత నాగరికతకు చిహ్నమైన రోడ్లను నిర్మించిన కూలీలవైపు అరుణాచలం దృష్టి మళ్ళింది.

చేసిన పనితో వింటున్న మాటలతో వాళ్ళ మొగాలలో సంతృప్తి తొణికిసలాడుతున్నా— వాళ్ళ కడుపులు మాత్రం ముగ్గురాళ్ళవంక కంటె లోతుగా కనుపిస్తున్నాయి

వాళ్ళు నిర్మించిన రోడ్లు నాగరికతను సూచిస్తే — అడుగంటిన ఆ కడుపులు దేనిని సూచిస్తాయి ?—

తాననుకొంటే వాళ్ళకు మరో వారధి పని కల్పించగలడు కానీ — ఆ కడుపుల మీద వారధులు?

'ఇప్పుడు చీఫ్ యింజనీర్ శ్రీ అరుణాచలం గారు మాట్లాడుతారు' అన్నారు.

అరుణాచలం లేచి నిలబడ్డాడు!

అతని కళ్ళు నిండుకొన్నాయి!

గొంతు పూడుకపోయింది!—ఎంత ప్రయత్నించినా మాట పెగలలేదు

కూలీలవైపు తిరిగాడు అరుణాచలం!

అందరూ చేతులు జోడించి తన వైపు ఆసక్తిగా చూస్తున్నారు

అరుణాచలం మాట మాటాడలేక తలవంచి రెండు చేతులు జోడించి—లేచినవాడు లేచినట్టుగానే మౌనంగా తన స్థానంలో కూర్చున్నాడు!

అరుణాచలం ఆనందంతో ఉబ్బి తబ్బిబ్బులై మాట్లాడలేక పోయారనీ.... చెంపలపై కారుతున్న కన్నీళ్ళు ఆనంద భాష్పాలనీ... అది అతని నమ్రతకు చిహ్నమనీ భావించిన వేదిక మీద పెద్ద మనుష్యులు పెద్దగా చప్పట్లు చరిస్తే—వాళ్ళను చూచి సభలో జనం... సభలో జనాన్ని చూచి కూలీజనం చప్పట్లు కొట్టారు — చెట్లమీది పిట్టలు రెపరెప లాడాయి

ఆ చప్పట్లు గుండెలపై సమ్మెట పెట్టులైతే అరుణాచలం వంచిన తల ఎత్తలేదు ❋



ధిమారావ్

"పరీక్ష పోయినా కూడా అంత ధీమాగా ఎలా తిరుగుతున్నారోయ్!" ఆశ్చర్యంగా అడిగాడు భీమారావ్. ధీమారావ్ ని.

"అదే నా స్పెషాలిటీ! కాలేజీ మొత్తానికి నేనొక్కడ్నే తప్పినవాడ్ని... తెల్సా! అందుకని" అన్నాడు ధీమారావ్.

-జె.ఎస్.పి సాయిబాబు (ఒట్టిప్రోలు)

మొక్కుబడి ?

-చొ

